క్లుప్తంగా

మొక్కలు నాటిన ఏఎస్పీ



మొక్క నాటిన ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి

వేములవాడ: వేములవాడలోని డీఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి శనివారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఖలీలుద్దీన్, సీఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు అన్వర్, ప్రసాద్, సబ్ డివిజన్‌కు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాజన్న సేవలో సినీహీరో తిరువిర్

వేములవాడ: సినిమా హీరో (వసుధ మూవీ) తిరువిర్ కుటుంబ సభ్యులతో శనివారం వేములవాడ రాజన్నను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు ప్రత్యేక దర్శనం అవకాశం కల్పించారు. అనంతరం బద్దిపోచమ్మకు బోనం మొక్కు చెల్లించుకున్నారు.

గోదావరి జలాలకు పూజలు



పూజలు చేస్తున్న నాయకులు

ముస్తాబాద్: మండలంలోని మద్దికుంట చెరువులో గోదావరి జలాలకు మాజీ ఎంపీపీ శరత్‌రావు శనివారం పూజలు చేశారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు ద్వారా వచ్చిన గోదావరి జలాలతో మద్దికుంట చెరువు నిండిందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కృషితో బీడు భూములకు ఐదేళ్లుగా గోదావరి జలాలు వస్తున్నాయన్నారు. అలాగే ఎగువ మానేరు ప్రాజెక్టుకు సైతం మల్లన్నసాగర్ నీరు వస్తోందని, మాజీ మంత్రి కేటీఆర్ ఆలోచనతోనే మానేరు ప్రాజెక్టుకు కూడవెల్లి వాగు ద్వారా నీరు వస్తున్న విషయం అందరికీ తెలుసన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



బోయినపల్లి: మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా రూపొందించిన వృక్షార్చన పోస్టర్‌ను మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ శనివారం ఆవిష్కరించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, గుంటి శంకర్, నిమ్మ శ్రీనివాసరెడ్డి, చిందం రమేశ్, కొనుకటి నాగయ్య, బోయిని రాజు, ఎండీ.అహ్మద్‌హుస్సేన్, బత్తిని కమల్, వాసాల శ్రీనివాస్, బుర్ర రాజు, కట్ట లింగయ్య, రాజేంద్రప్రసాద్, శ్రీరాములు తదితరులు ఉన్నారు.

కాంట్రాక్టర్‌పై ఫిర్యాదు

ఇల్లంతకుంట: మండలంలోని రహీంఖాన్‌పేట నుంచి తంగళ్లపల్లి వరకు రోడ్డు వేయడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నారని జిల్లా పంచాయతీరాజ్ ఈఈకి శనివారం బీజేపీ మండల నాయకులు ఫిర్యాదు చేశారు. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డు నిర్మాణం త్వరగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇక్కడ బీజేపీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్‌కుమార్, సీనియర్ నాయకులు దేశెట్టి శ్రీనివాస్, అమ్ముల అశోక్, సాయిగౌడ్, తదితరులు ఉన్నారు.

కేజీ కల్చర్ పనులు నిలిపివేయాలి



సిబ్బందితో మాట్లాడుతున్న రాము

తంగళ్లపల్లి: మధ్యమానేరు ప్రాజెక్టులో చేపట్టిన కేజీ కల్చర్ పనులను వెంటనే నిలిపివేయాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము, జిల్లా ఫిషరీస్ చైర్మన్ చొప్పరి రామచంద్రం అన్నారు. శనివారం జిల్లా మత్స్యశాఖ అధికారి సౌజన్యతో చీర్లవంచలోని మిడ్ మానేరు బ్యాక్ వాటర్‌ను సందర్శించి కేజీ కల్చర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆక్వాహబ్ పేరుతో ముదిరాజ్‌ల భూములను తీసుకోవడంతో ఇప్పటికే వారు ఉపాధి కోల్పోయారన్నారు. ఇప్పుడు మధ్యమానేరులో కేజీ కల్చర్ ఏర్పాటుతో ఉపాధి కోల్పోతామన్నారు. ఉపాధి కోల్పోయిన ముదిరాజ్‌లకు తమ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించాలని కోరారు. జిల్లా అధికారుల అనుమతులు పొంది ముదిరాజ్‌లకు ఉపాధి మార్గంచూపిన తర్వాత కేజీ కల్చర్ పనులు ప్రా రంభించాలని డిమాండ్ చేశారు. మత్స్యశాఖ అధికారులు,ముదిరాజ్‌లు, తదితరులు ఉన్నారు.

బర్డ్ ఫ్లూపై ఆందోళన వద్దు

ఎల్లారెడ్డిపేట: మండలంలో బర్డ్ ఫ్లూ లేదని, ఈ వ్యాధిపై ప్రజలు ఆందోళన చెందొద్దని మండల పశువైద్యాధికారి రాహుల్ అన్నారు. మండలంలో సుమారు 15 పౌల్ట్రీ ఫాములుండగా శనివారం పరిశీలించినట్లు తెలిపారు. ప్రజలు చికెన్, కోడిగుడ్లను తినాలన్నారు.

ఉత్సాహంగా వార్షికోత్సవం







సిరిసిల్ల: సిరిసిల్ల మెడికల్ కాలేజీలో శనివారం వార్షికోత్సవం నిర్వహించారు. ఎంబీబీఎస్ ఫస్టియర్‌లో చేరిన వైద్య విద్యార్థులకు స్వాగతం పలికారు. వైద్య, విజ్ఞాన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మెడికల్ కాలేజీలో ఫిబ్రవరి 11న మొదలైన కార్యక్రమాలు శనివారం ముగిశాయి. ఈ వేడుకల్లో కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.లక్ష్మీనారాయణ, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి పర్యవేక్షకులు డాక్టర్ ఎం.లక్ష్మీనారాయణ, జిల్లా వైద్యాధికారి ఎస్.రజిత, డీసీహెచ్ఎస్ పి.పెంచలయ్య, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు ఎస్.శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికులకు మెరుగైన ఉపాధి కల్పించాలి

- పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేశ్



సిరిసిల్ల: సిరిసిల్లలో సాంచాలు నడుపుతూ.. వస్త్రోత్పత్తికి శ్రమించే కార్మికులకు మెరుగైన వేతనం కల్పించాలని పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేశ్ కోరారు. పట్టణంలోని శాంతినగర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక క్షేత్రంలో ఏడాదిగా పరిశ్రమలో ఉపాధిలేక 15 మంది నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. సీఐటీయూ పోరాటంతోనే ప్రభుత్వం బతుకమ్మ చీరల స్థానంలో మహిళా పొదుపు సంఘాల మహిళలకు చీరల ఉత్పత్తి ఆర్డర్లు ఇచ్చిందన్నారు. ఈ చీరల ఉత్పత్తి చేసే కార్మికులకు రోజుకు రూ.వెయ్యి వేతనం వచ్చే విధంగా కూలీ నిర్ణయించాలని రమేశ్ కోరారు. పాలిస్టర్ వస్త్రోత్పత్తి కూలీ ఒప్పంద గడువు 2023తోనే ముగిసిపోయిందని కొత్త కూలి ఒప్పందం చేయాలన్నారు. పవర్‌లూమ్ కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే ఫిబ్రవరి 17 తర్వాత నిరవధిక సమ్మె చేస్తారన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు కోడం రమణ, పోచమల్లు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక..

పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ శాంతినగర్‌కు నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ గౌరవాధ్యక్షుడిగా నక్క మల్లేశం, అధ్యక్షుడిగా యేన్నం లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా గూట్ల చంద్రశేఖర్. ఉపాధ్యక్షులుగా సబ్బని శ్రీకాంత్ , భోగ వెంకటేశం, సహాయ కార్యదర్శులుగా నగిశెట్టి మల్లేశం బాస బత్తిని ప్రభాకర్, కమిటీ సభ్యులుగా గోనె సత్యనారాయణ, చింతకింది రాజేశం, యెన్నం నిరంజన్, నక్క మల్లేశం, రత్నాకర్, వేముల శ్రీధర్, సత్తయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

హామీలు విస్మరించిన కాంగ్రెస్



మాట్లాడుతున్న ఎన్వీ సుభాష్

సిరిసిల్లకల్చరల్: నిరుద్యోగ భృతి ఇవ్వని కాంగ్రెస్ పట్టభద్రుల సమస్యలను ఎలా పరిష్కరిస్తుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బీజేపీ ఇన్‌చార్జి ఎన్వీ సుభాష్ ప్రశ్నించారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పాలనపై నిరుద్యోగులు ఆగ్రహంతో ఉన్నారన్నారు. హామీలు విస్మరించిన కాంగ్రెస్‌కు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. పట్టభద్రుల అభ్యర్థి అంజిరెడ్డి, మల్క కొమురయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గం ఇన్‌చార్జి భాస సత్యనారాయణ, బీజేపీ ప్రతినిధులు రెడ్డబోయిన గోపి, పార్లమెంట్ కన్వీనర్ ఆడెపు రవిందర్, అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి, పట్టణ శాఖ ఉపాధ్యక్షుడు శీలం రాజు, నాగుల శ్రీనివాస్, ఆయా మండల శాఖల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: వేములవాడ అర్బన్ మండల బీజేపీ కార్యకర్తల సమావేశం వేములవాడ నందికమాన్ వద్ద రెడ్డి భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ మాట్లాడుతూ...ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమురయ్య గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేశ్, లింగంపల్లి శంకర్, ఏరెడ్డి రాజిరెడ్డి, రేగుల పర్శరాములు, చంద్రగిరి ప్రశాంత్, అంజన్న, లక్ష్మణ్, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, రమేశ్, రాజు, నర్సయ్య, ప్రశాంత్, పూర్ణచంద్, తిరుపతి, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

తంగళ్లపల్లి: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలింపించాలని పార్టీ సిరిసిల్ల జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి బాస సత్యనారాయణ అన్నారు. శనివారం మండలకేంద్రంలో పర్యటించి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా చెన్నమైల్ అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీగా మల్క కొమురయ్యను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు, నాయకులు సందవేని రాజు యాదవ్, సిరిసిల్ల వంశీ, గ్రాడ్యుయేట్లు పాల్గొన్నారు.

‘అనుబంధ ఆలయాలపై అశ్రద్ధ’

వేములవాడ: రాజన్న ఆలయ అనుబంధ దేవాలయమైన కేదారేశ్వర స్వామి ఆలయం మూసివేసి ఉంచడంపై శివదీక్షాపరులు శనివారం నిరసన తెలిపారు. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అవకాశాలు కల్పించేందుకు తాము అనుబంధ ఆలయాల్లో పూజలు నిర్వహించే క్రమంలో ఆలయం తెరవకపోవడం భక్తుల మనోభావాలు దెబ్బతీసినట్లేనన్నారు. అనుబంధ ఆలయాలపై అశ్రద్ధ సరికాదన్నారు. తక్షణమే ఆలయ ఈవో అనుబంధ ఆలయాల్లో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఇసుక రవాణాపై తప్పుడు ప్రచారం

- తహసీల్దార్ ఫిర్యాదుతో కేసు నమోదు

వేములవాడరూరల్: ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్నారంటూ తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని వేములవాడరూరల్ తహసీల్దార్ సుజాత శనివారం ఫిర్యాదు చేసినట్లు ఎస్సై మారుతి తెలిపారు. వేములవాడ మండలం లింగంపల్లి మూలవాగు నుంచి ఇసుకను తరలించేందుకు రెవెన్యూ అధికారులు అనుమతులు ఇచ్చారు. ఇసుక తరలిస్తున్న సమయంలో యజమానులకు, కార్మికులకు కూలీ విషయంపై ఏర్పడిన వివాదంలో ఇసుక తరలింపు నిలిచిపోయింది. ఈక్రమంలో కొందరు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారంటూ జిల్లా అధికారులకు వాట్సాప్ ద్వారా మెసేజ్ పెట్టారు. అయితే అనుమతులతోనే ఇసుక రవాణా చేస్తున్నారని, తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఎ.మహేందర్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు. ఇందులో మరికొంత మంది ఉన్నారన్న సమాచారంతో విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

పంటల పరిశీలన



వరి పంట పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

వేములవాడరూరల్: వేములవాడ మండలంలోని నమిలిగుండుపల్లితో పాటు హన్మక్కపల్లి, కాశాయపల్లిలో పంట పొలాలను ఏవోలు వినీత, సాయికిరణ్ శనివారం పరిశీలించారు. అగ్గితెగులు నివారణకు ట్రైసైక్లోజోన్ పిచికారీ చేయాలన్నారు. అనంతరం ఆన్‌లైన్‌లో పంటల నమోదు చేశారు. వ్యవసాయ విస్తరణ అధికారి రాజు, రైతులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

● **ఇసుక ట్రాక్టర్ పట్టివేత**

ముస్తాబాద్: మండలంలోని చిప్పలపల్లి వద్ద ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను శనివారం పట్టుకున్నట్లు ఎస్సై గణేశ్ తెలిపారు. మానేరు వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని యజమాని, డ్రైవర్‌పై కేసునమోదు చేశామన్నారు.

● **రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు**

ఎల్లారెడ్డిపేట: మండలంలోని వెంకటాపూర్ శివారులో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. గ్రామస్తులు వివరాల ప్రకారం.. ముస్తాబాద్ మండలం గూడెంకు చెందిన పృథ్వీధర్, వేముల ప్రశాంత్ బైక్‌పై సిరిసిల్లకు వెళ్లి స్వగ్రామానికి రాత్రి తిరిగి వస్తుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడిపోయారు. ఈ ప్రమాదంలో ఇద్దరికి గాయాలుకాగా చికిత్స నిమిత్తం సిరిసిల్ల ఆస్పత్రికి తరలించారు.

● **నియామకం**

ఇల్లంతకుంట: మండలంలోని కందికట్కూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బిగుల్ల విజయ్‌ను నియమిస్తూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి శనివారం ఉత్తర్వులు జారీచేశారు. ఏఎంసీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, డైరెక్టర్ వీరేశం, కాంగ్రెస్ నాయకులు, తదితరులు ఉన్నారు

● **కేసు నమోదు చేయాలని ఆదేశం**

చందుర్తి: మర్రిగడ్డ గ్రామానికి చెందిన వనపర్తి రామస్వామి తన బైక్ ఎత్తుకెళ్లి పది రోజులు గడిచినా పోలీసులు పట్టించుకోవడం లేదని వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ఎదుట శనివారం వాపోయారు. మర్రిగడ్డలో సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాగా ఏఎస్పీ శేషాద్రిని రెడ్డికి రామస్వామి విషయం తెలిపాడు. కేసు నమోదు చేయాలని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లను, ఎస్సై అంజయ్యను ఏఎస్పీ ఆదేశించారు.

● **వాలీబాల్ ఆడిన విప్**

చందుర్తి: ఎప్పుడు బిజీగా ఉండే ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మండలంలోని బండపల్లి గ్రామ యువకులతో శనివారం వాలీబాల్ ఆడారు. కిష్టంపేటలోని ఓ శుభకార్యంలో పాల్గొని కోనరావుపేట మండలం బావుసాయిపేటకు వెళ్తుండగా ఆటస్థలంలో యువకులు వాలీబాల్ ఆడుతుండటం చూసి వారితో కాసేపు వాలీబాల్ ఆడారు. వికలాంగుడు న్యాత అనిల్‌కుమార్‌ను ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అని తెలుసుకుని, తమవంతు సహకారం అందిస్తానన్నారు. కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య తదితరులున్నారు.

● **క్రీడలతో మానసికోల్లాసం**

వేములవాడరూరల్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ అన్నారు. వేములవాడ మున్సిపల్ పరిధి 3వ వార్డు అయ్యోరుపల్లిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. అయ్యోరుపల్లికి చెందిన అడ్వకేట్ వంగల కర్ణ క్రీడాకారులకు జెర్సీలు అందజేశారు. మాజీ సర్పంచులు ఉల్లెందుల అంజయ్య, వడిజె మల్లయ్య, వంగళ రాజమల్లయ్య, గ్రామస్తులు హన్మయ్య, రాజు, మల్లయ్య, మల్లేశం,రాజయ్య, తిరుపతి, రాజు, క్రీడాకారులు అశోక్, అనిల్, తిరుపతి, శేఖర్, నగేశ్, రజినికాంత్, వెంకటేశ్, శివ, మహేశ్, తదితరులు ఉన్నారు.

● **‘పది’లో ఉత్తమ ఫలితాలు సాధించాలి**

బోయినపల్లి: పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని మూల్యాంకన పర్యవేక్షణ బృందం సభ్యులు బొలగం శ్రీనివాస్, భూక్యా తిరుపతిలు పేర్కొన్నారు. మండలంలోని కొదురుపాక, మాన్వాడ, నర్సింగాపూర్, విలాసాగర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం మూల్యాంకన బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా విద్యార్థులు రాసిన నాలుగు ఎఫ్ఏ మార్కుల సరాసరి, స్లిప్ టెస్టు, ప్రాజెక్టు వర్క్, ఫేర్ నోట్, బుక్ రివ్యూ తదితర అంశాలు పరిశీలించారు. ఇంటర్నల్ మార్కులను చూశారు. కార్యక్రమంలో బృందం సభ్యులు చాడ నరోత్తంరెడ్డి, సయ్యద్ మోసిన్ అహ్మద్, నరేందర్, మక్బూల్ హుస్సేన్, హెడ్‌మాస్టర్లు ఉషారాణి, తదితరులు ఉన్నారు.

● **పోలింగ్ స్టేషన్ల జాబితా ప్రదర్శన**

బోయినపల్లి: మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీల ఫైనల్ పోలింగ్‌స్టేషన్ల జాబితాను ఎంపీడీవో భీమా జయశీల శనివారం ప్రదర్శించారు. మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ల వివరాలు నోటీస్ బోర్డుపై ఉంచారు. ఎంపీవో ఏ.శ్రీదర్, సూపరింటెండెంట్ రవీందర్, వంశీకృష్ణ ,తదితరులు ఉన్నారు.

● **వాహనాల తనిఖీ**

వీర్నపల్లి: మండలంలోని పలుప్రాంతాల్లో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై ఎల్లాగౌడ్ అన్నారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని నెంబర్‌ప్లేట్ లేని వాహనాలను గుర్తించి వాహనాలకు నెంబర్‌ప్లేట్లు బిగించినట్లు తెలిపారు.

● **అక్రమంగా కలప తరలిస్తున్న వ్యక్తికి జరిమానా**

వీర్నపల్లి: అక్రమంగా కలప తరలిస్తున్న మండలంలోని అడవిపదిరకు చెందిన ఒకరిపై ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ భూలక్ష్మి కేసు నమోదు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో రూ.2,40,566 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

● **దగ్ధమైన ఈత, తాటి వనం పరిశీలన**

ముస్తాబాద్: మండలంలోని మద్దికుంటలో దగ్ధమైన తాటి, ఈతవనాన్ని మాజీ ఎంపీపీ జనగామ శరత్‌రావు శనివారం పరిశీలించారు. ప్రభుత్వం కార్మికులను ఆదుకోవాలని కోరారు. మద్దికుంటలో హరితహారంలో ఐదేళ్ల క్రితం నాటిన మొక్కలను విద్యుత్ పోల్స్ వేసే కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా తొలగించాడన్నారు. సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

● **మోటారు, కేబుల్ చోరీ**

ముస్తాబాద్: ముస్తాబాద్ శివారులో మట్ట రమణారెడ్డి పొలంనుంచి మోటారు, కేబుల్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. ఈ మేరకు రైతు రమణారెడ్డి పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశాడు. పొలంవద్ద ఉన్న ఓపెన్ బావిలోని మోటారుతోపాటు సుమారు 50 గజాల విద్యుత్ వైరును ఎత్తుకెళ్లినట్లు తెలిపారు.

● **ఇసుక రవాణాపై విచారణ**

కోనరావుపేట: మండలంలోని మామిడిపల్లిలో ఇసుక అక్రమ రవాణా జరిపిన వారిపై పోలీసులు శనివారం విచారణ జరిపారు. గ్రామం నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారం మేరకు మామిడిపల్లికి చేరుకుని విచారణ జరిపారు. సీసీ కెమెరాలను పరిశీలించగా ఓ ట్రాక్టర్ ద్వారా ఇసుక పోసినట్లు గుర్తించారు. గ్రామంలో ట్రాక్టర్ కోసం గాలించగా ట్రాలీ మాత్రమే లభించింది. గ్రామపంచాయతీకి చెందిన చెత్త సేకరణ ట్రాక్టర్ ద్వారా ట్రాలీని కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం.



కోనరావుపేట: మండలంలోని మరిమడ్ల ఎస్సీ కాలనీలోని చేతిపంపు కొన్నేళ్లుగా పనిచేయడం లేదు. ప్రస్తుతం వేసవి సమీపిస్తుండటంతో నీటికోసం ప్రజలు ఇబ్బంది పడే అవకాశం ఉంది. వెంటనే చేతిపంపును బాగుచేయాలని పలువురు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
కల్పన, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్, సెల్ నెం. 9618865122

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గం

- అధ్యక్షుడిగా కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నాగిరెడ్డి



నూతన కార్యవర్గం

సిరిసిల్ల: రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు శనివారం జరిగాయి. జిల్లా అధ్యక్షుడిగా గుండారపు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నల్ల నాగిరెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా మడుపు ప్రమోదరెడ్డి, ఎగుమామిడి కృష్ణారెడ్డి, నరెడ్ల రాఘవరెడ్డి, కూతురు వెంకట్‌రెడ్డి, డబ్బు తిరుపతిరెడ్డి, గడ్డమీది ప్రసాద్‌రెడ్డి, గుల్లపల్లి నరసింహారెడ్డి, లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి నియామకమయ్యారు. సంయుక్త కార్యదర్శి మహిళా విభాగంలో దుంద్ర జలజారెడ్డి, పురుషుల విభాగంలో ముసుకు తిరుపతిరెడ్డి, ఏమిరెడ్డి కనకరెడ్డి, జువ్వెంతుల లక్ష్మారెడ్డి, మంద బాల్‌రెడ్డి, కోశాధికారిగా ఎడ్మల హనుమంతరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహిళా విభాగంలో బీమా నీలిమారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ప్రేమ్‌సాగర్‌రెడ్డి, కంకనాల శ్రీనివాస్‌రెడ్డి, ముత్యాల రాజిరెడ్డి, కంది భాస్కర్‌రెడ్డి, కరెడ్ల మల్లారెడ్డి, అబ్బాడి తిరుపతిరెడ్డి, ప్రచార కార్యదర్శిగా గడ్డం సత్యనారాయణరెడ్డి, బిచ్చల రాజిరెడ్డిలను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. మాజీ అధ్యక్షులు అంజిరెడ్డి, పూర్మాణి లింగారెడ్డి, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ విద్యుత్ కనెక్షన్లు నియంత్రించాలి

సిరిసిల్లకల్చరల్: అక్రమ విద్యుత్ కనెక్షన్లు నియంత్రించి విద్యుత్ సరఫరాలో నాణ్యత పెంచాలని సహకార సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఎల్లారెడ్డిపేట, కోనరావుపేట, సిరిసిల్ల సహకార సంఘం అధ్యక్షులు బండ నర్సయ్యయాదవ్, బండి దేవదాస్, సంకినేని రామ్మోహన్‌రావు, గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడారు. ముస్తఫానగర్‌లో నెల రోజులుగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సామర్థ్యానికి మించి కనెక్షన్లు ఉండడంతోనే తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారమవుతుందని పేర్కొన్నారు. అక్బర్‌ఖాన్, దేవయ్య, దోమకొండ భూమయ్య, కంటె దేవయ్య, శ్రీనివాస్, బోదాస్ లక్ష్మయ్య, శివుని రాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి



ఎల్లారెడ్డిపేట: ఆలయంలో గిరిజనుల పూజలు



వీర్నపల్లి : సేవాలాల్ మహారాజ్ ఆలయం వద్ద గిరిజనులు

కోనరావుపేట: మండలంలోని మరిమడ్ల ఏకలవ్య గురుకుల పాఠశాలలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని నిర్వహించారు. సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామ్‌సూరత్ యాదవ్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలంలోని అన్ని గ్రామాల తండా గిరిజనులు సేవాలాల్ మహారాజ్ జయంతిని నిర్వహించారు. బంజారాల నాయకులు, మహిళలు గిరిజన వేషధారణలతో పెద్దఎత్తున సేవాలాల్ మహారాజ్ ఆలయం వద్దకు ర్యాలీగా వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు.

ముస్తాబాద్: మండలకేంద్రంలో సేవాలాల్ మహారాజ్ జయంతిని నిర్వహించారు. ఆలిండియా బంజారా సేవాసమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సేవాసమితి మండల అధ్యక్షుడు లకావత్ నర్సింలు, మాజీ సర్పంచ్ దేవేందర్ నాయక్, రెడ్యానాయక్, మధు, నాగరాజునాయక్, దేవేందర్, గంగారాం, సంతోష్, రమేశ్, శీలం స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగుండారంలో తండా పెద్ద మనుషుల సమక్షంలో శనివారం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా జగదాంబ ఆలయంలో గిరిజనులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన ఆశయ సాధనకోసం కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్య శంకర్‌నాయక్, రాజునాయక్, బాబు రావు నాయక్, మున్సింగ్‌నాయక్, తండా పెద్ద ముషులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సామర్థ్యాన్ని వెలికితీసేందుకే ప్రదర్శనలు

వేములవాడరూరల్: విద్యార్థుల్లోని సామర్థ్యాన్ని వెలికితీసేందుకే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ లావణ్య అన్నారు. శాత్రాజుపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో నేషనల్ గర్ల్ చైల్డ్ డేలో భాగంగా ఫోకస్ ఆన్ సైన్స్ అండ్ టెక్నాలజీలో భాగంగా గర్ల్స్ ఇన్ స్టెమ్ అనే అంశంపై విద్యార్థులు సైన్స్ ఫెయిర్, ప్రదర్శనలు ఇచ్చారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సుమలత, సంధ్యారాణి, ఆయేషా ఫాతిమా, అనూష, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఎంపీడీవోకు వినతి

తంగళ్లపల్లి: మండెపల్లి డబుల్ బెడ్‌రూం సముదాయం (కేసీఆర్ నగర్)ను ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటుచేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు అన్నారు. ఎంపీడీవో లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. స్థానిక ఎన్నికల్లో కేసీఆర్ నగర్ వాసులకు ఓటుహక్కు లేకుండా చేయడం సరికాదన్నారు. బీ జేపీ నాయకులు రా జు, ప్రశాంత్, నాగుల శ్రీనివాస్, మధుసూదన్, తదితరులున్నారు.

అడవి పంది దాడిలో యువకుడికి తీవ్ర గాయాలు

ఇల్లంతకుంట: బైక్‌ను అడవి పంది ఢీకొట్టి, దాడి చేసిన ఘటనలో ఓ యువకుడు తీ వ్రంగా గాయపడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. ఇల్లంతకుంట మండలంలోని రేపాక గ్రామానికి చెందిన రోండ్ల కిరణ్‌రెడ్డి సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలంలోని ఓ కంపెనీలో పని చేస్తున్నాడు. విధులు ముగించుకొని, శుక్రవారం రాత్రి 11 గంటలకు బైక్ పై రేపాకకు వస్తున్నాడు. మార్గమధ్యలో కిష్టాపూర్ వద్ద అడవి పంది పరుగెత్తుకు వచ్చి, బైక్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో కిరణ్‌రెడ్డి కిందపడ్డాడు. అడవి పంది అతనిపై దాడి చేయడంతో ముఖంపై తీవ్ర గాయాలయ్యాయి. అచేతనంగా పడివున్న బా ,ధితుడిని చూసిన రేపాక గ్రామస్తులు 108కు ఫోన్ చేశారు. సిబ్బంది రాజశేఖర్, బాబు వచ్చి, కిరణ్‌రెడ్డిని కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు.